# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 8 జూలై 2025 | పేజీలు 8


## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీ బిజీ.. హీరో అజయ్ దేవగణ్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్‌తో కీలక చర్చలు!

- ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ తో కీలక భేటీ
- తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ ఏర్పాటుపై చర్చ
- మాజీ క్రికెటర్ కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం
- హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై మంతనాలు



-2 లో

# దూరభారం తగ్గించి... గోస తొలగించి



## గోడ తొలగిస్తే 3 కి.మి..! మూసేస్తే 8 కి.మి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 7: దారికి అడ్డంగా కట్టిన గోడ వేలాది ప్రజలకు గోసగా మారింది.. చివరికి అది పోరాటంగా మారింది. ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు సులభంగా చేరుకునే మార్గం దొరకక ఇబ్బందులు ఎదుర్కొనేవారు కొంతమంది అయితే..! తమది గేటెడ్ కమ్యూనిటీ, తమ కాలనీల మీదుగా రాకపోకలు బంద్ అంటూ అడ్డు గోడలు కడుతున్నవారు మరి కొంతమంది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట - బాచుపల్లి గ్రామాల మధ్య నెలకొన్న ఈ వివాదంపై హైడ్రా జోక్యంతో సమస్యకు పరిష్కారం చూపారు..

### గోడ తీసేస్తే.. గోస తొలగినట్టే..

మల్లంపేట ఔటర్ రింగురోడ్డు ఎగ్జిట్-4 నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ మీదుగా ప్రగతినగర్ కు కేవలం 3 కిలోమీటర్లు ప్రయాణిస్తే సరిపోతోంది.. కానీ దారి మధ్యలో ప్రణీత్ ఆంటిల్యా నిర్మించిన అడ్డుగోడతో 8 కిలోమీటర్ల దూరం భారంగా మారింది.. ఈ వ్యవహారంలో మల్లంపేట గ్రామప్రజలతో పాటు.. మరో 10 కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రణీత్ ఆంటిల్యా వారు అడ్డుగోడ తీసేస్తే 60 నుంచి 40 ఫీట్ల వెడల్పుతో ఉన్న అడ్డ దారి దొరుకుతుందంటున్నారు.. వాస్తవానికి ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదు..! అయినప్పటికీ అడ్డంగా గోడకట్టి తమది గేటెడ్ కమ్యూనిటీ అంటూ రాకపోకలను అడ్డుకుంటున్నారని మల్లంపేట వాసులు ఆరోపిస్తున్నారు..

- మల్లంపేట ప్రజల పోరాటం.. ప్రణీత్ ఆంటిల్యా ఆరాటం..
- హైడ్రా చొరవతో సమస్యకు పరిష్కారం.. ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు సుగమం..
- మల్లంపేటకి ట్రాఫిక్ కష్టాలు ఇక తొలగినట్టే.! 8 కి.మి నుండి 3 కి.మికి తగ్గిన దూరం..

-2లో

- ఓల్డ్ హైదరాబాద్ 100 ఫీట్ల రోడ్డు మూసివేత ఎనిమిది కిలోమీటర్లు చుట్టాల్సిన దుస్థితి..
- దీనికి తోడు ఔటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్-4 ప్రారంభంతో మరిన్ని ఇబ్బందులు..
- గేటెడ్ కమ్యూనిటీ కాకపోయినా..! అడ్డు గోడలు నిర్మించిన ప్రణీత్ ఆంటిల్యా..
- పలు కాలనీల ప్రజలు, స్థానికులతో సమావేశం దారికి సుగమం..

## సరిహద్దు భూ కబ్జా..! మళ్ళీ మొదలైంది..

### రెండు గ్రామాల నడుమ రేండున్నర ఏళ్ళుగా తేల్చని ప్రభుత్వ భూ సమస్య..



-3&4 లో

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ సర్వే నెం.684 ఒకవైపు..
- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఆలీనగర్ సర్వే నెం.42 మరోవైపు..
- 2023 జనవరి నెలలో తప్పుడు పత్రాలతో యధేచ్చగా కబ్జాదారుల పనులు..
- అడ్డుకున్న తాండా-2 వాసులు.. కూల్చేసిన రెవెన్యూ, ప్రభుత్వ బోర్డు ఏర్పాటు..
- తాజాగా కోర్టు ఆదేశాలు అంటూ హెచ్చరిక బోర్డును తొలగించి పనులు ప్రారంభం..
- మేడ్చల్ జిల్లాకి చెందిన ప్రభుత్వ భూమికి.. సంగారెడ్డి కోర్టు ఆర్డర్ అంటూ పనులు..!
- కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమి కాపాడాలని మాజీ కౌన్సిలర్ డిమాండ్..
- మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో దుండిగల్ తహాశీల్దార్‌కి ఫిర్యాదు..


## మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో.. 102 అర్జీలు స్వీకరణ..

- అడిషనల్ కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, డిఆర్‌వో హరిప్రియ..
- ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయకూడదని ఆదేశాలు..
- సమస్యలు పరిష్కరించి ప్రజావాణి పట్ల నమ్మకం కలిగించాలని సూచించారు..



-5 లో

# దూరభారం తగ్గించి.. గోస తొలగించి..


Approval of Final Layout

1 Permt No... letter No/03825/... dated 16-4-2015 Final layout is released subject to following conditions

2 This approval does not the application of the provision of the Urban Land (Ceiling & Regulation) Act. 1973 to the above land

3. This Final Layout approval does not confer or affect the ownership boundary is the sole responsibility of the applicant

4. The Final Layout as Released subject to the condition. That the External Development of Satellite township should be paid the Owner / Plot holder as and when demanded by Hyderabad Metropolitan Development Authority


5. This permission does not bar any public agency including HMDA/Local Body to acquire the lands for public purpose as per Law

6 If any dispute litigation arises in future, regarding the ownership of a land, site boundaries etc., the applicant shall responsible for the settlement of the same, HMDA or its employees shall not be a party to any such dispute / litigation and draft approved Layout plan / final Layout plan shall be deemed to cancelled without notice and action will be taken as per law.

7 The applicant is not permitted to construct the compound wall around the site and not to block the roads so as to provide access to the neighboring lands.

8. The applicant / developer any misinterpretation or any fabricated documents furnished for taking approval, that approved draft Layout plan / final Layout plan will be withdrawn and cancelled and action will be taken as per Law.

For METROPOLITAN COMMISSIONER
Hyderabad Metropolitan Development Authority




**ప్రణీత్ ఆంటిల్యా కాలనీ వాసుల నుంచి అభ్యంతరాలు రావడంతో మరింత లోతుగా అధ్యయనం చేసింది. ప్రణీత్ ఆంటిల్యా నివాసాల మధ్య నుంచే గతంలో బళ్లదారి ఉండేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.. నిజాంపేట మున్సిపల్ అధికారులు కూడా ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదని నిర్ధారించారు. దీంతో ఇరుపక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మున్సిపల్, రెవెన్యూ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇరు పక్షాల సమక్షంలోనే ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదు.. దారి ఇవ్వాల్సి ఉంటుందని సమావేశం నిర్ణయించింది..**

## అడ్డు గోడలతో వేలాది మందికి అవస్థలు..

మల్లంపేట ఎగ్జిట్ నుంచి మల్లంపేట విలేజ్, ప్రణీత్ లీఫ్‌కాలనీ, ఆకాష్ వెంచర్, డ్రీమ్‌వ్యాలీ కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఏపీఆర్ కాలనీ, ఇందిరమ్మకాలనీ, లక్ష్మి శ్రీనివాస్ కాలనీ, హెచ్ఎండీఏ, ప్రణీత్ ఆంటిల్యా, బాచుపల్లి చౌరస్తా మీదుగా ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల ప్రయాణం మాత్రమే..! కానీ రాజమార్గంలో రాడానికి అవకాశం ఉన్నప్పటికీ అడ్డుగోడలు పెట్టారని .. దీంతో 25 వేల మందికిపైగా అవస్థలు పడుతున్నామని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రణీత్ ఆంటిల్యా నివాసాల మధ్య నుంచి బండ్లబాట ఉండేదని కూడా స్థానికులు, మల్లంపేటతో పాటు పరిసర నివాస ప్రాంతాలవారు చెబుతున్నారు కానీ.. ప్రణీత్ ఆంటిల్యా వాదన మరోలా ఉంది.. ఆ గోడ తీస్తే మాకు గోస మొదలౌద్ది. మొత్తం ఈ కాలనీలు, బస్తీల నుంచి వచ్చే వాహనాలు మా కాలనీ మీదుగా రాకపోకలు సాగిస్తే చాలా ఇబ్బందిగా పరిణమిస్తుందని ప్రణీత్ ఆంటిల్యా వాసులు వాపోతున్నారు..

## హెచ్ఎండిఏ అనుమతుల పరిశీలనతో స్పష్టత..

మల్లంపేట ప్రజల ఫిర్యాదుపై హైడ్రా లోతైన పరిశీలన చేసింది. హెచ్ఎండీఏ అనుమతులను పరిశీలించింది. ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని హెచ్ఎండీఏ అనుమతిచ్చిన లేఅవుట్ స్పష్టతను ఇస్తుందని సమావేశంలో హైడ్రా గుర్తించింది.. హెచ్ఎండీఏ అనుమతుల్లో 7వ అంశాన్ని పరిశీలిస్తే గేటెడ్ కమ్యూనిటీ కాదని.. నివాస ప్రాంతాలకు చుట్టూ ప్రహరీ నిర్మించరాదని.. ముఖ్యంగా రహదారులకు అడ్డంగా గోడలు నిర్మించరాదని.. పక్కన ఉన్న కాలనీవాసులకు దారి చూపాలని స్పష్టంగా పేర్కొంది.. ఆ క్రమంలోనే అక్కడి ప్రహరీలను హైడ్రా ఇటీవల తొలగించిందని హైడ్రా అధికారులు తెలిపారు..

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీ బిజీ.. హీరో అజయ్ దేవగణ్, మాజీ క్రికెటర్ కపిల్‌దేవ్‌తో కీలక చర్చలు!

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృ ద్ధికి సంబంధించిన పలు కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆయన బాలీవుడ్ ప్రము ఖ నటుడు అజయ్ దేవగణ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రంలో రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్రీకృతం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలోని తన నివాసంలో అజయ్ దేవగణ్ తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. ఈ ఫిల్మ్ సిటీలో ఏఐ (AI) టెక్నాలజీతో కూడిన వీఎఫ్ఎక్స్ (VFX), స్మార్ట్ స్టూడియోలు ఏర్పాటు చేయాలని, అలాగే ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌ను కూడా స్థాపించాలని అజయ్ దేవగణ్ ప్రతిపాదనలు అందజేశారు. భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తోనూ ముఖ్యమంత్రి రేవంత్ భేటీ అయ్యారు. హైదరాబాద్ కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే అంశం వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ యూనివర్సిటీ దోహదపడుతుందని భావిస్తున్నారు.

## తెలంగాణ గ్రూప్-1 అంశం.. ముగిసిన వాదనలు, తీర్పు వాయిదా

- **తెలంగాణ గ్రూప్-1 కేసులో వాదనలు పూర్తి**
- **తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**
- **మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పిటిషన్లు**
- **మెయిన్స్ పత్రాలు మళ్లీ దిద్దాలని పిటిషనర్ల అభ్యర్థన**
- **లేదంటే పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్**
- **నియామకాలపై స్టే ఎత్తివేయాలని ఎంపికైన అభ్యర్థుల వాదన**



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియలో నెలకొన్న వివాదంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. పరీక్షల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పలు పిటిషన్లపై సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో గ్రూప్-1 అభ్యర్థుల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తమ జవాబు పత్రాలను రీ-వాల్యుయేషన్ చేయాలని వారు పిటిషన్‌లో కోరారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే, గ్రూప్-1 పరీక్షలను పూర్తిగా రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ నియామకాలపై జస్టిస్ రాజేశ్వరరావు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు కూడా పిటిషన్లు దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన ధర్మాసనం, తదుపరి తీర్పును వెల్లడించేంత వరకు రిజర్వ్‌లో ఉంచింది.

2023 జనవరిలో పెట్టిన రెవెన్యూ హెచ్చరిక బోర్డు.. ఫైల్‌ఫోటో






బోర్డును తొలగించి తాజాగా మళ్ళీ పనులు..

# సరిహద్దు భూ కబ్జా..!

# మళ్ళీ మొదలైంది

## రెండు గ్రామాల నడుమ రేండున్నర ఏళ్ళుగా తేల్చని ప్రభుత్వ భూ సమస్య..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ సర్వే నెం.684 ఒకవైపు..
- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఆలీనగర్ సర్వే నెం.42 మరోవైపు..
- 2023 జనవరి నెలలో తప్పుడు పత్రాలతో యధేచ్ఛగా కబ్జాదారుల పనులు..
- అడ్డుకున్న తాండా-2 వాసులు.. కూల్చేసిన రెవెన్యూ, ప్రభుత్వ బోర్డు ఏర్పాటు..
- తాజాగా కోర్టు ఆదేశాలు అంటూ హెచ్చరిక బోర్డును తొలగించి పనులు ప్రారంభం..
- మేడ్చల్ జిల్లాకి చెందిన ప్రభుత్వ భూమికి.. సంగారెడ్డి కోర్టు ఆర్డర్ అంటూ పనులు..!
- కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమి కాపాడాలని మాజీ కౌన్సిలర్ డిమాండ్..
- మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో దుండిగల్ తహాశీల్దార్‌కి ఫిర్యాదు..



సర్వే నెం.684 ప్రభుత్వ భూమి కబ్జాపై దుండిగల్ తహాశీల్దార్‌కి మాజీ కౌన్సిలర్ ఫిర్యాదు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 7:** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం రూ. కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంది.. గత రెండున్నర ఏళ్ళుగా కొనసాగుతున్న ఈ సరిహద్దు భూ వివాదం, పరిష్కారానికి నోచుకోవడం లేదు.. మరోవైపు సంగారెడ్డి జిల్లా కోర్టు తమకు క్లీన్ చీట్ ఇచ్చిందని, కబ్జాదారులు రెచ్చిపోతున్నారని, స్థానికులు ఆరోపిస్తున్నారు.. 2023 జనవరిలో పట్టపగలే పునాదుల తవ్వకాలు జరిపిన కబ్జాదారులు పనులు చేస్తుండగా, దుండిగల్ రెవెన్యూ అధికారులు కూల్చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.. దీంతో సమస్య సద్దుమణిగింది అనుకునే లోపే..! మళ్ళీ పనులు చేపట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. రెండు జిల్లాలోని రెండు గ్రామాల సరిహద్దులో ఉన్న "ప్రభుత్వ భూమి- పట్టాభూమి" నడుమ వివాదం తేలకముందే..! హెచ్చరిక బోర్డును తొలగించి పనులు చేస్తున్నారని, స్థానిక బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ సోమవారం దుండిగల్ తహాశీల్దార్ మతీన్‌కి ఫిర్యాదు చేశాడు..



2023 జనవరిలో కబ్జాదారుల పునాదుల పనుల..ఫైల్‌ఫోటో..

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం, సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సరిహద్దులోని భూ వివాదం మళ్ళీ మొదలైంది.. కబ్జాదారుల నుండి దుండిగల్ సర్వే నెం.684 ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ దుండిగల్ 27వ వార్డు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 684 లో రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని, కొందరు పట్టాభూమి పేరుతో పట్టపగలే కబ్జాకు పాల్పడుతున్నారని, 27వ వార్డు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ స్థానికులతో వెళ్ళి
దుండిగల్ తహాశీల్దార్ మతీన్‌కి ఫిర్యాదు చేశాడు.. సర్వే నెం.684లో ప్రభుత్వ భూమి 425 ఎకరాలు ఉండగా.. ఇప్పటికే అందులో సుమారు 100 ఎకరాలు కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి..! గతంలో రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించినప్పటికీ..! నేటికీ జాడ తెలియడం లేదు.. ఇదిలా ఉండగా, దుండిగల్ సర్వే నెం.684 ప్రభుత్వ భూమిని ఆనుకుని ఉన్న..! సరిహద్దు గ్రామం అయిన ఆలీనగర్ సర్వే నెం. 42 పట్టాభూమిగా



2023 జనవరిలో రెవెన్యూ కూల్చివేతల దృశ్యం.. ఫైల్‌ఫోటో..

కొందరు గత రెండున్నర సంవత్సరాలుగా కబ్జాకు పాల్పడుతుండగా దుండిగల్ తాండా-2 వాసులు అడ్డుకుని కాపాడుతున్నామని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలిపారు..

- మిగతా 4లో...

# సరిహద్దు భూ కబ్జా..! మళ్ళీ మొదలైంది..










సరిహద్దు భూ వివాదం తెలకుండానే మళ్ళీ కబ్జాదారులు హల్‌చల్ చేయడంపై స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.. గతంలో పలుమార్లు అడ్డుకున్నప్పటికీ అదే భూమిలో కొందరు మళ్ళీ చదును చేసి కబ్జాకు పాల్పడటం గమనార్హం.. దుండిగల్ సర్వే నెం.684 ప్రభుత్వ భూమిని..! గడ్డపోతారం భూమిగా నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు పాల్పడగా గతంలో తాండ వాసులు అడ్డుకున్నారు.. అప్పటి నుండి వివాదంలో ఉన్న భూమిని ఎవరు ఎలా క్లీన్ చిట్ ఇస్తారు..? ఎక్కడ ఎప్పుడు సర్వేచేశారు..? ఎలాంటి సర్వేలు లేకుండా అక్రమంగా భూమి చదును చేస్తున్నారని..! తాండ వాసులు ప్రశ్నించగా, కోర్టు నుండి ఆర్డర్ తెచ్చామని చెప్పడం విశేషం.. మేడ్చల్ జిల్లా భూమికి సంగారెడ్డి కోర్టు ఎలా క్లీన్ చిట్ ఇస్తుందని తాండా వాసులు నిలదియడంతో పోలీస్ కేసుల పేరుతో బయపెడుతున్నారని సమాచారం.. కబ్జా దారులపై కఠినంగా చర్యలు తీసుకునే వరకు, తాము పోరాటం చేస్తామని ప్రభుత్వ భూమి కాపాడుతామని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలిపారు..

## 2023 జనవరిలో కబ్జా యత్నానికి రెవెన్యూ బ్రేక్..

దుండిగల్ తాండా-2లోని ఈ సరిహద్దు భూ వివాదం రెండున్నర ఏళ్ళ తర్వాత మళ్ళీ మొదలైంది.. 2022 డిసెంబర్‌లో కంటైనర్ ఏర్పాటుతో కబ్జాకు శ్రీకారం చుట్టి ప్రారంభించినా..! స్థానిక గిరిజనులు అడ్డుకుని రెవెన్యూ అధికారులకి ఫిర్యాదు చేయగా..! కంటైనర్‌ను రెవెన్యూ అధికారులు ధ్వంసం చేసి తొలగించారు..! అయినప్పటికీ 2023 జనవరిలో ఏకంగా పునాదులు తవ్వించి బేస్మంట్ పనులు చేపట్టారు.. తాండా వాసులు అడ్డుకుని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో, దుండిగల్ రెవెన్యూ అధికారులు, స్థానిక తాండా వాసుల సమక్షంలోనే కూల్చివేతలు చేపట్టిన రెవెన్యూ, ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు..

## కోర్టు ఆర్డర్ పేరుతో.. హెచ్చరిక బోర్డును తొలగించి పనులు..

ప్రభుత్వ భూమి ఆక్రమించి ఖబ్జా దారులు తప్పుడు పత్రాలు సృష్టించి, పట్ట పగలే నిర్మాణం చేపడుతుంటే, రెవెన్యూ అధికారులకు ఏమాత్రం చలనం లేదని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆరోపించారు.. ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం దుండిగల్ తహసీల్దార్ మతీన్‌కి ఫిర్యాదును అందజేశారు.. "దుండిగల్- జిన్నారం" సరిహద్దులు తేలే వరకు, అక్కడ ఎలాంటి నిర్మాణాలు చెపట్ట కూడదని ఫిర్యాదులో పేర్కొన్నారు.. సర్వే నెంబర్ 684 లోని 425.24 ఎకరాలు గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు..










## హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ పూర్తి.. తీర్పుపై ఉత్కంఠ

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం
- కేసు కొట్టివేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు
- ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నమోదైన పరువు నష్టం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం వాదనలు ముగిశాయి. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న న్యాయస్థానం, తుది తీర్పును రిజర్వ్‌లో ఉంచింది.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలపై బీజేపీ నేత వాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. కింది కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, వాదనలు పూర్తవడంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు వెల్లడించింది.



# మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో.. 102 అర్జీలు స్వీకరణ..

**అడిషనల్ కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, డిఆర్వో హరిప్రియ..**

**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయకూడదని ఆదేశాలు..**

**సమస్యలు పరిష్కరించి ప్రజావాణి పట్ల నమ్మకం కలిగించాలని సూచించారు..**



ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా..



ప్రజావాణి ఫిర్యాదులను వివరంగా తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 7:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, అధికారులను ఆదేశించారు.. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్వో హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్‌లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, (102) దరఖాస్తులు స్వీకరించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో ఓపికతో ప్రజావాణి కార్యక్రమానికి చేరుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు.. అదేవిధంగా తిరస్కరించిన దరఖాస్తుల గురించి అర్జీదారులకు వివరించాలని అధికారులకు సూచించారు.. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్వో హరిప్రియ..

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు.రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు.

అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ఐ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య నీళ్ల పంచాది.. బనకచర్ల vs కాళేశ్వరం

- కాళేశ్వరం నీళ్లు ఇడువాలన్న బీఆర్ఎస్
- కన్నెపల్లికి కదనయాత్ర చేస్తామన్న హరీశ్
- సీడబ్ల్యూసీ నివేదిక బయటపెడ్తానన్న ఉత్తమ్
- ప్రజాభవన్ వేదికగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందన్న మంత్రి పొంగులేటి
- నీళ్ల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర రాజకీయాలు నీళ్ల చుట్టూ తిరుగుతున్నాయి. కృష్ణా, గోదావరి నీళ్ల పంచాది నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను కలువనున్నారు. ఇందుకోసం అపాయింట్ మెంట్ సైతం తీసుకున్నారు. బనకచర్లకు కేసీఆర్ ప్రభుత్వమే ఓకే చెప్పిందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన ప్రకటన చేశారు. గత ప్రభుత్వం పక్క రాష్ట్రంతో లాలూచీపడి కృష్ణ పరివాహక ప్రాంత రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని వ్యాఖ్యనించారు. ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని, తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ కన్నెపల్లి పంపులు స్టార్ట్ చేయాలని డిమాండ్ చేస్తోంది. మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ లను ఆన్ చేస్తే రెండు టీఎంసీలు వాడుకునేందుకు వీలుంటుందని చెబుతోంది. వారం రోజుల్లో ప్రభుత్వం కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయకపోతే మేమే కన్నెపల్లి వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం. కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వెళ్తామని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరే ఇచ్చారు. కాళేశ్వరం పై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీ ఏం రిపోర్ట్ ఇచ్చింది..? అందులో ఏముందో చెప్పేందుకు ఏకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కే రెడీ అయ్యారు. ప్రస్తుత కాళేశ్వరం పరిస్థితిని చూపించేందుకూ సిద్ధమయ్యారు. కృష్ణ జలాల దోపిడీకి అవకాశం ఇచ్చిందెవరు..? ఎవరు.. ఎప్పుడు సంతకం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించిందెవరు..? అన్నది తేల్చేస్తానంటున్నారు. దీంతో రాష్ట్రంలో వాటర్ హీట్ కొనసాగుతోంది.

## జులై 10న తెలంగాణ కేబినెట్.. చర్చించే అంశాలివే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** జులై 10న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సెక్రటేరియట్ లోని ఆరో ఫ్లోర్ లో మధ్నాహ్నం 2 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, రిజర్వేషన్ల ఖరారు, రాజీవ్ యువ వికాసం స్కీమ్, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది. ప్రతినెలా 2 సార్లు షెడ్యూల్ ప్రకారం కేబినెట్ భేటీ కావాలని గత కేబినెట్ లోనే నిర్ణయించిన సంగతి తెలిసిందే. తర్వాతి మంత్రివర్గ భేటీ ఎప్పుడు ఉంటుందనేది ముందే షెడ్యూల్ ఫిక్స్ అవుతుంది. ఇందుకు సంబంధించిన ఎజెండాలు ప్రిపేర్ అవుతాయి. దీంతో మంత్రులు కూడా తమ షెడ్యూల్?ను ఈజీగా ఫిక్స్ చేసుకోవచ్చు. ఇప్పటి దాకా టైమ్, సందర్భం, వెసులుబాటును బట్టి కేబినెట్ సమావేశాలు నిర్వహించారు.

## నిండు కుండలా శ్రీశైలం ప్రాజెక్ట్.. ఎగువ నుంచి భారీ వరద.. గేట్లు ఎత్తేది ఎప్పుడంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వస్తోంది. జూరాల, తుంగభద్ర డ్యాంల నుంచి ఇన్ ఫ్లో ఉంది. కర్ణాటకలోని ఉత్తర కన్నడ, బెళగావి, హావేరి, విజ యపురా, బాగల్కోటె, కలబురిగి, బళ్లారి.. వంటి జిల్లాల్లో అతి భారీగా వర్షాలు కురిశాయి. ఆయా ప్రాంతాలన్నీ కూడా కృష్ణా బేసిన్ పరిధిలోకి వచ్చేవే. అటు మహారాష్ట్రలోనూ కృష్ణా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి.ఫలితంగా కృష్ణానది ఉరకలేస్తోంది. కర్ణాటకలో దీనిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఆలమట్టి, నారాయణ్ పూర్ ప్రాజెక్టులు గరిష్ఠనీటి మట్టానికి చేరుకున్నాయి. దీంతో ఆ రాష్ట్ర అధికారులు ప్రాజెక్టుల గేట్లను ఎత్తివేశారు. ఎగువ నుంచి 1,62,529 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు.కుడి, ఎడమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల గుండా పవర్ జనరేషన్ స్టార్టయింది. దీంతో 54, 191 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ వైపు తరలి వెళ్లోంది. పూర్తి స్థాయి నీటిమ ట్టం : 885 అడుగులు కాగా ప్రస్తుతం 880.70 అడుగుల మేర నీలు ల్నాయి. పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 215.7080 టీఎంసీలు కాగా.. ప్రస్తు తం191.6512 టీఎంసీల నీలు ల్నాయి. దీంతో గేట్లు ఎత్తేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకుం టున్నారు. ఇందులో భాగంగా నిపుణుడు కన్నయ్య నాయుడు దెబ్బతిన్న 10 నంబర్ గేట్?ను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. వచ్చే అయిదు సంవత్సరాల్లో రేడియల్ క్రస్ట్ గేట్లు కొత్తవి మార్చుకోవాలని సూచించారు.వరద నీటితో శ్రీశైలం ప్రాజెక్ట్ నిండుకుండలా కళకళలాడుతుండటంతో మంగళవారం శ్రీశైలం జలాశయం గేట్లను ఎత్తి నీళ్లను దిగువకు వదలనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీశైలానికి వెళ్లనున్నారు. ఇప్పటికే జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. జలాశయం గేట్స్ ఎత్తివేతకు శ్రీశైలానికి వెళ్లి సీఎం చంద్రబాబు జలహారతి ఇవ్వనున్నారు.

# మహేష్ బాబుకు లీగల్ కష్టాలు: బ్రాండ్ అంబాసిడర్ పాత్రలపై డైలమా.. వాట్ నెక్స్ట్..?

**హైదరాబాద్ పెన్ పవర్:**సినిమా సెలబ్రిటీలు, వారి స్టార్‌డమ్.. ఇది కేవలం గ్లామర్ ప్రపంచానికి మాత్రమే పరిమితం కాదు. సమాజంపై, ముఖ్యంగా యువతపై వారి ప్రభావం అపారం. కొన్నిసార్లు ఈ ప్రభావం సానుకూలంగా ఉంటే, మరికొన్నిసార్లు అది ఊహించని పరిణామాలకు దారి తీస్తుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి అగ్ర నటుడికి ఎదురైన తాజా వివాదం, ఈ అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది. ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించినందుకు ఇప్పుడు ఆయన లీగల్‌గా చిక్కుల్లో పడ్డారు. సెలబ్రిటీలు ప్రచారం చేసే ఉత్పత్తులు లేదా సేవలు, ఎంతగానో నమ్మదగినవిగా కనిపిస్తాయి. "అంత పెద్ద సెలబ్రిటీ చెప్పాడు కదా, నిజమే అయ్యుంటుంది" అనే భావనతో చాలా మంది ప్రజలు, ముఖ్యంగా తక్కువ అవగాహన ఉన్నవారు, వాటిని గుడ్డిగా నమ్ముతారు. సాయి సూర్య డెవలపర్స్ వంటి కేసుల్లో, సెలబ్రిటీల ప్రచారం మోసగాళ్లకు అడ్డంకిగా మారి, అమాయక ప్రజలను బలి పశువులను చేస్తుందన్న భావన ప్రజల్లో కలుగుతోంది. వివరాల్లోకి వెళితే..



**డాక్టర్ ఫిర్యాదుతో వెలుగులోకి..**

హైదరాబాద్‌కు చెందిన సాయి సూర్య డెవలపర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించినందుకు గాను, రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ నుంచి మహేష్ బాబుకు లీగల్ నోటీసులు అందాయి. ఒక భారీ మోసపూరిత కేసులో మహేష్ పేరు తెరపైకి రావడం ఇప్పుడు సినీ వర్గాల్లో, ఆయన అభిమానుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ వ్యవహారం మొత్తం ఒక డాక్టర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. సాయి సూర్య డెవలపర్స్ ప్రచారం చేసిన లేఅవుట్‌లో తాను ప్లాట్లు కొనుగోలు చేసి, అవి వాస్తవానికి లేవని, ఈ క్రమంలో రూ. 34.8 లక్షలు మోసపోయానని సదరు డాక్టర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. "మహేష్ బాబు వంటి అగ్ర నటుడు ఈ ప్రాజెక్ట్‌ను ప్రచారం చేయడంతోనే అది నమ్మదగినదిగా కనిపించింది. ఆయన ప్రకటనలు చూసే మేము ధైర్యం చేసి పెట్టుబడి పెట్టాము" అని ఆమె వినియోగదారుల కమిషన్‌కు తెలిపారు. ఈ కేసులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా చేర్చింది..

**గతంలోనూ ED నోటీసులు..**

వాస్తవానికి, సాయి సూర్య డెవలపర్స్ పేరుతో మహేష్ బాబుకు సంబంధం ఉండటం ఇదే మొదటిసారి కాదు. గతంలో, అంటే 2025 ఏప్రిల్‌లో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) కూడా మహేష్ బాబును ప్రశ్నించింది. సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఈ విచారణ జరిగింది. ED వర్గాల ప్రకారం, మహేష్ బాబు ఈ సంస్థలు ప్రారంభించిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌ల ప్రచార ప్రకటనలలో పాల్గొన్నారు. ఈ ప్రచారాలకు గాను మహేష్ బాబుకు మొత్తం రూ. 5.9 కోట్లు చెల్లించినట్లు ఆరోపణలున్నాయి. ఇందులో రూ. 3.4 కోట్లు చెక్కు రూపంలో, మిగిలిన రూ. 2.5 కోట్లు నగదు రూపంలో చెల్లించబడినట్లు ED గుర్తించింది. నగదు రూపంలో జరిగిన ఈ లావాదేవీపైనే ED తీవ్ర అనుమానం వ్యక్తం చేసింది. ఈ నగదు చెల్లింపు విస్తృత మనీలాండరింగ్ నెట్‌వర్క్‌కు సంబంధించినది కావచ్చని అధికారులు అనుమానిస్తున్నారు, అందుకే నటుడిని ప్రశ్నించడానికి సమన్లు జారీ చేశారు. ఏప్రిల్ 28న ED ముందు హాజరు కావాలని మహేష్ బాబుకు సూచించారు.

**అభిమానుల్లో ఉత్కంఠ**

అయితే, ED విచారణలో మహేష్ బాబును నిందితుడిగా పరిగణించలేదని, ఆయన మంచి నమ్మకంతోనే ప్రాజెక్ట్‌ను ఆమోదించి ఉండవచ్చని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ, ప్రస్తుత వినియోగదారుల కమిషన్ నోటీసు, బ్రాండ్ అంబాసిడర్‌గా మహేష్ బాబు పాత్రను మరోసారి తీవ్ర పరిశీలనకు గురిచేస్తోంది. . వినియోగదారుల కమిషన్ మహేష్ బాబుతో పాటు, సాయి సూర్య డెవలపర్స్ సంస్థ, దాని యజమాని కంచర్ల సతీష్ చంద్ర గుప్తాను కూడా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ కేసు విచారణను వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కీలక పరిణామాలపై మహేష్ బాబు కానీ ఆయన బృందం ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. వారి మౌనం మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఒకవైపు ED విచారణలు, మరోవైపు వినియోగదారుల కమిషన్ నోటీసులు... ఈ పరిణామాలు మహేష్‌బాబు కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని సినీ పరిశ్రమ వర్గాలు, ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఒక బ్రాండ్‌కు ముఖంగా నిలబడే సెలబ్రిటీలు ఆ బ్రాండ్ నేపథ్యాన్ని, దాని విశ్వసనీయతను ఎంత లోతుగా పరిశీలించాలనే చర్చకు ఈ కేసు కొత్త ఊపిరి పోసింది. ఈ కేసులో మహేష్ బాబు తదుపరి అడుగులు ఎలా ఉంటాయి? ఆయన ఈ ఆరోపణల నుంచి ఎలా బయటపడతారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాల కోసం వేచి చూడాలి.

# నల్గొండ జిల్లాలో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్

- **ఏసీబీ వలలో డిప్యూటీ తహశీల్దార్**
- **షేక్ జావీద్ అరెస్ట్**
- **సీజ్ చేసిన వాహనాల విడుదలకు లంచం డిమాండ్**
- **రూ.లక్ష అడిగి, రూ.70 వేలకు బేరసారాలు**
- **బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు**
- **లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి**

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా కొందరు ఉద్యోగుల తీరు మారడం లేదు. తాజాగా నల్గొండ జిల్లాలో ఓ అవినీతి డిప్యూటీ తహసీల్దార్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసేందుకు రూ. 70,000 లంచం డిమాండ్ చేసిన కేసులో జిల్లా పౌర సరఫరాల శాఖకు చెందిన డిప్యూటీ తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, మిర్యాలగూడ డివిజన్ పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న షేక్




జావీద్, అధికారులు స్వాధీనం చేసుకున్న మూడు వాహనాల విడుదలకు ఓ వ్యక్తిని లంచం డిమాండ్ చేశాడు. వాహనాలకు పంచనామా నిర్వహించి, కోర్టు నుంచి విడుదల ఉత్తర్వులు ఇప్పించేందుకు గాను తొలుత రూ. 1,00,000 కావాలని అడిగాడు. ఆ తర్వాత బేరసారాలతో రూ. 70,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. అయితే, లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అతని ఫిర్యాదు ఆధారంగా జూన్ 7న కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు, విచారణ జరిపి డిప్యూటీ తహశీల్దార్ షేక్ జావీద్‌ను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, పార్టీలో గ్రూపుల అంశంపై స్పందించిన బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికను తమ పార్టీ ఒక సవాలుగా తీసుకుంటోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. బలమైన ప్రతిపక్షం బరిలో ఉంటే ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న 25 రోజుల్లోనే బీజేపీ పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని రామచందర్‌రావు వెల్లడించారు. పార్టీలోని ముఖ్య నేతలతో చర్చించి, అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీలో ఎటువంటి వర్గాలు లేవని, అందరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఐక్యంగా పనిచేస్తారని ఆయన వివరించారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ పెద్దగా దృష్టి సారించలేదని, అయితే ఈసారి వాటిపైనా ప్రత్యేకంగా దృష్టి పెడతామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## స్వర్ణకారుల ఆత్మహత్యలపై కవిత ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో స్వర్ణకారులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడటంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల వేధింపులు, తప్పుడు కేసుల కారణంగానే వారు ప్రాణాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. అమాయకులైన స్వర్ణకారులపై వేధింపులకు కారణమవుతున్న సెక్షన్ 411 చట్టాన్ని తక్షణమే సవరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, “అసలు దొంగలను పట్టుకోవడం చేతకాని పోలీసులు, వారు అమ్మిన దొంగ సొత్తును కొన్నారనే నెపంతో స్వర్ణకారులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరం” అని విమర్శించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా నిలబడాలని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆమె స్వర్ణకారులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ సంస్థల పోటీని తట్టుకోలేక విశ్వకర్మలు, ఇతర చేతివృత్తుల వారు తీవ్రంగా నష్టపోతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక రుణాలు అందించి ఆదుకోవాలని సూచించారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నానని గుర్తుచేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల తరఫున పోరాడే నాయకురాలిగా సెక్షన్ 411 సవరణ కోసం తన పోరాటం కొనసాగిస్తానని ఆమె హామీ ఇచ్చారు. చేతివృత్తుల వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆమె కోరారు.

## Cred 5 వేల కోట్ల నష్టాల్లో ఉందా..!
# ఎత్తిచూపిన నెటిజన్లకు కునాల్ షా హిట్టింగ్ రిప్లయ్





**హైదరాబాద్ పెన్ పవర్:** కునాల్ షా ఫిన్‌టెక్ ప్రపంచంలో పరిచయం అక్కర్లేని పేరు. ఆయన తీసుకొచ్చిన క్రెడ్ చెల్లింపుల యాప్ లక్షల మందిని క్రమం తప్పకుండా క్రెడిట్ కార్డ్ బిల్లులు చెల్లిస్తున్నందుకు రివార్డ్స్ అందిస్తూ ఫేమస్ అయ్యింది. డిజిటల్ చెల్లింపుల నుంచి ఇతర అన్ని పేమెంట్స్ పై రివార్డ్స్ ఖచ్చితందా అందిస్తున్న ఏకైక సంస్థగా క్రెడ్ నిలిచింది.

అయితే తాజాగా కునాల్ షాపై డెలాయిట్ కన్సల్టెంట్ ఆదర్ష్ సమలోపనం లింక్డిన్ పోస్టు వైరల్ అయ్యింది. కునాల్ షా 2010లో ఫ్రీచార్జ్ సహ వ్యవస్థాపకుడిగా.. అది 2015లో రూ.35 కోట్ల ఆదాయానికి చేరుకుంది. ఈ క్రమంలో కంపెనీ అందించిన క్యాష్ బ్యాక్స్ కారణంగా రూ.269 కోట్లు కంపెనీ నష్టపోయింది. అయితే తర్వాత దీనిని స్నాప్ డీల్ రూ.2వేల 800 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ స్నాప్ డీల్ ఫ్రీచార్జ్ సంస్థను కేవలం రూ.370 కోట్లకే యాక్సిస్ బ్యాంకుకు అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు ఆదర్ష్.తర్వాత 2018లో క్రెడ్ సంస్థను స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.4వేల 493 కోట్ల ఆదాయాన్ని కంపెనీ చూడగా.. రూ.5వేల 215 కోట్లు నష్టపోయినట్లు వెల్లడించాడు ఆదర్ష్. కునల్ వ్యాపారవేత్తగా తన 15 ఏళ్ల ప్రయాణంలో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా లాభాలను సంపాదించలేదని.. అలాంటప్పుడు ఆయన ప్రయాణంపై ఎందుకు గర్వించాలని ప్రశ్నించాడు. వ్యాపారవేత్తగా కునాల్ షాకు ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలో చెప్పాలని కోరాడు. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. స్టార్టప్ ప్రపంచంలో సక్సెస్ ఎవరు డేర్ చేసి రూల్స్ మార్చేందుకు ముందడుగు వేస్తారన్నదే ముఖ్యమని అన్నాడు. తన ప్రయాణంలో కునాల్ షా కేవలం కంపెనీలను మాత్రమే సృష్టించలేదని.. మార్కెట్లలోని వ్యాపార సరళిని, పద్ధతిని ఆయన మార్చగలిగారని అందుకే సెలబ్రేట్ షా ప్రయాణాన్ని సెలబ్రేట్ చేయాలని సదరు యూజర్ చెప్పారు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై నేరుగా కునాల్ షా స్పందించటం గమనార్హం. ఆదర్ష్ చెప్పింది వాస్తవమేనన్నారు షా. అయితే ఈ క్రమంలో బయటి నుంచి రుణాలు తీసుకోకుండా వ్యాపారాలను లాభదాయకంగా నడిపిస్తున్న వేల మంది వ్యాపారవేత్తల ప్రయాణాన్ని కొనియాడాలన్నారు. తమ జీవితాన్ని రిస్క్ చేస్తూ వ్యాపారవేత్తగా ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్కరిని కొనియాడాలని చెప్పారు. ఎందుకంటే ఏఐ రాక తర్వాత ప్రపంచం మొత్తం ఉద్యోగాలు పొందటం కష్టంగా మారుతుందని. ఏఐ రాక తర్వాత పరిస్థితులను ఎదుర్కోవటానికి ఉద్యోగాలను కల్పించే వ్యాపారవేత్తల అవసరం మరింతగా పెరుగుతుందని కునాల్ షా తన పోస్టులో పంచుకున్నారు.

కునాల్ షా ప్రయాణంపై క్యాష్ క్రై సంస్థ సీఈవో భరత్ ప్రతాప్ సింగ్ కూడా స్పందించారు. షా నిర్మించిన క్రెడ్ యాప్ భారత డిజిటల్ చెల్లింపులతో పాటు క్రెడిట్ వినియోగాన్ని పెంచగలిగిందన్నారు. షా తన వ్యాపార ప్రయాణంలో పెట్టుబడిదారులకు లాభాలను అందించగలిగారని, ఉద్యోగాలు కల్పించగలిగారని, ఒక జనరేషన్ మొత్తాన్ని పెద్దగా ఆలోచించనల దిశగా పయనించేలా ప్రేరేపించారని చెప్పారు. మరికొందరు మాత్రం అమెజాన్ లాంటి సంస్థలే ఇప్పుడున్న స్థాయికి చేరుకోవటానికి ముందు భారీగా నష్టాలను చూశాయని.. షా దూరదృష్టితో కంపెనీని విజయపథంలో నడిపించేందుకు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారని అంటున్నారు.

## వీసా గడువు అయిపోయినా హైదరాబాద్‌లో
# అక్రమంగా ఉంటూ ఏం పనులివి..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వీసా గడువు అయిపోయినా అక్రమంగా హైదరాబాద్?లో ఉంటున్న నలుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు నైజీరియన్స్.. ఒకరు టాంజానియా.. ఒకరు సూడానియన్ చెందిన వారు ఉన్నారని పోలీసులు తెలిపారు. ఇందులో ఇద్దరు మహిళలు.. ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరు డ్రగ్స్ మూలాలు ఉన్నవారితో తిరుగుతున్నారన్న సమాచారంతో నిఘా పెట్టి పట్టుకున్నామని, వీరిపై కేసు పెట్టకుండా వారి స్వదేశాలకు పంపిస్తున్నామని నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ డీసీపీ సురేంద్ర ప్రెస్ మీట్?లో తెలిపారు. ఇటీవల.. ఇలా హైదరాబాద్ నగరంలో విదేశీయులు అక్రమంగా ఉంటున్న ఘటనలు ఇటీవల తరచూ వెలుగు చూస్తుండటం గమనార్హం. హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న ఇద్దరు బంగ్లాదేశీయులను కూడా ఇటీవల అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్?కు చెందిన మహమ్మద్ హసీబుల్ నాలుగేళ్ల క్రితం అక్కడి బెనపోల్ జిల్లా నుంచి ట్రాఫికర్లకు రూ.25 వేలు చెల్లించి, పశ్చిమబెంగాల్‌లోని బొంగావ్ జిల్లా మీదుగా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాడు. కోల్‌కతాలో కరాటే శిక్షకుడిగా పని చేసిన ఇతడు జోవాన్ చౌదరి పేరిట నకిలీ ఆధార్ కార్డు సంపాదించాడు. 2023 డిసెంబర్‌లో ఫేస్‌బుక్ ద్వారా మలక్‌పేట్‌కు చెందిన జయ చౌదరికి పరిచయమై, ఆమెను వివాహం చేసుకున్నాడు. అనంతరం ఇక్కడ జొమాటో, స్విగ్గీలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పని చేశాడు.

స్థానిక ఏజెంట్లు మహమ్మద్ ముఖీద్, సాయి కిరణ్, రాజనీకాంత్ సహాయంతో నార్సింగి మున్సిపాలిటీ నుంచి నకిలీ బర్త్? సర్టిఫికెట్ సంపాదించాడు. దీన్ని మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సుధీర్ కుమార్ ఇచ్చాడు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా హసీబుల్ ఓటర్ కార్డు, ఒరిజినల్ ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేశాడు. తర్వాత తన స్నేహితుడు రోహన్ సాహా, అతని భార్యను ఈ ఏడాది మార్చిలో మలక్‌పేట్‌కు తీసుకొచ్చి, అతనికి కూడా నకిలీ ఆధార్ కార్డు ఇప్పించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురినీ అరెస్ట్ చేసి, నకిలీ ఆధార్ కార్డులు, బర్త్?సర్టిఫికెట్లు, ఓటర్ కార్డు, 7 సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకొని, మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.